ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 19 సంచిక: 26 | శనివారం, 27 సెప్టెంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో
- జీవో నెంబరు 9ను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రస్తావించిన ప్రభుత్వం
- ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం

**హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసింది. ఇది గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీల సమాన ప్రాతినిధ్యాన్ని లక్ష్యంగా పెట్టి తీసుకున్న కీలక నిర్ణయం. ప్రభుత్వం తెలిపిన ప్రకారం, ఈ నిర్ణయం సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా తీసుకున్నది. బీసీల వెనుకబాటుతనంపై కమిషన్ నివేదికను కూడా పరిగణనలోకి ..మిగతా 2లో






2

# మీ ఫోనుకు దొంగ చెవులు..

## మనపై ఇక 24 గంటలపాటు నిఘా పెట్టనున్న సర్కారు

- పెట్టే ప్రతి పోస్ట్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి నివేదిక రూపకల్పన
- సోషల్‌మీడియా చాటింగ్‌లపైనా నిఘా వేయనున్న టూల్స్
- పూర్తయిన ఫోన్‌కాల్స్‌నూ రికార్డ్ చేసి వినిపించే సామర్థ్యం
- ఆండ్రాయిడ్, యాపిల్ తదితర ఫోన్లన్నీ సులువుగా అన్‌లాక్
- ఎప్పుడో డిలీట్ చేసిన సమాచారమైనా సులభంగా రిట్రీవ్
- ప్రతి ఒక్కరి వ్యక్తిగత గోప్యతకు ముప్పేనంటున్న నిపుణులు

ఇందిరమ్మ రాజ్యం.. ప్రజాపాలన అంటూనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాగిస్తున్న పాలన ఎమర్జెన్సీని తలపిస్తున్నది. న్యాయస్థానాల తీర్పులంటే లెక్కలేదు.. ప్రజాస్వామ్యానికి తావులేదు.. చట్టాల స్ఫూర్తికి విలువ లేదు.. ప్రశ్నించిన వారిపై కేసులు.. నిలదీసిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగాలతో మొత్తంగా తెలంగాణలో నియంతృత్వ పోకడ నడుస్తున్నది.

## స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

- సర్వం సిద్ధం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు,
- ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీలతో లేఖ అందిన వెంటనే షెడ్యూల్,
- నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు
- ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాతే పంచాయతీలకు...
- ప్రత్యేక జీవో జారీపై స్పష్టత వచ్చే అవకాశం



2

## జూబ్లీహిల్స్.. అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్!

- ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్
- ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ సతీమణి
- నియొజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకే సునీతకు అవకాశం



**హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత పేరు ఖరారైంది. మాగంటి సునీత పేరును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారికంగా ..మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మనకే అవకాశాలెక్కువ

- ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య
- కార్యకర్తలను అప్రమత్తం చేసి
- ఓటర్లలో అవగాహన కల్పించాలన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజల విశ్వాసం కోల్పోయిందన్న కేసీఆర్

**హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని ని వేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ..మిగతా 2లో

## బీహార్ మహిళలకు మహిళా రోజ్‌గార్ యోజన..

- బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ
- బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం
- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ





2

## వాయుగుండంగా అల్పపీడనం

- ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం..
- అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ..
- తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షా లు కురిసే ఛాన్స్ ..
- ఈనెల 29 వరకు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షా లు..
- తెలంగాణ జిల్లాల్లో మరో రెండ్రోజులు భారీ వర్షా లు..
- కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ..



**హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**

రాష్ట్రంలో మరో రెండుమూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతున్నదని దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల వరకు విస్తరించిందని పేర్కొంది. పశ్చిమ, వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే ..మిగతా 2లో

## డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- తెలంగాణ డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమించిన ప్రభుత్వం
- ప్రస్తుతం తెలంగాణ ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్న శివధర్‌రెడ్డి
- అక్టోబర్ 1న తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న శివధర్‌రెడ్డి.



2

## పనితీరుకు తగిన ప్రోత్సాహం

- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మొత్తం 2.47 లక్షల మంది కార్మికులకు
- పనితీరు ఆధారిత ప్రోత్సాహకం
- మోదీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ కోసం ఎన్నో చర్యలు తీసుకుందన్న కిషన్ రెడ్డి



2



# స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

- సర్వం సిద్ధం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీలతో లేఖ అందిన వెంటనే షెడ్యూల్, నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు
- ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాతే పంచాయతీలకు...
- ప్రత్యేక జీవో జారీపై స్పష్టత వచ్చే అవకాశం

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికల తేదీల నిర్వహణపై లేఖ అందిన వెనువెంటనే ఎన్నికల షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ జారీకి రెడీగా ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున తమకు రాజకీయంగా ఉపయోగపడే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందుగా జరపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది.

ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అందుకే ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, 18 నుంచి 21 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేసేందుకు ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత మళ్లీ వారం, పది రోజుల్లోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు చేస్తోంది.

సీఎంతో ఉన్నతస్థాయి అధికారుల భేటీ?

శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ డా.సృజన, ఇతర అధికారులు సమావేశం కానున్నట్టు అధికార వర్గాల సమాచారం. బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవోలపైనే చర్చ ఉంటుందనే ప్రచారం సాగుతోంది.

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి సీఎం స్పష్టత తీసుకుంటారని చెబుతున్నారు. శుక్రవారమే అటు బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో 42 శాతం, పంచాయతీరాజ్ శాఖ ద్వారా బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై ప్రత్యేక జీవోలు విడుదల అయ్యే అవకాశం ఉందని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి.

**జీఓలు జారీ కాగానే...**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవోతోపాటు, ఎన్నికల తేదీని తెలియజేస్తూ ప్రభుత్వం అధికారిక లేఖ అందజేసిన వెంటనే కార్యరంగంలోకి దూకేలా ఎస్ఈసీ సన్నాహాలు పూర్తి చేసినట్టు సమాచారం. సర్కార్ నుంచి సమాచారం అందిన వెంటనే ఎన్నికలు ఏర్పాట్లపై ఎస్ఈసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పీఆర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు అధికార వర్గాల సమాచారం. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి చీఫ్ సెక్రటరీ కూడా హాజరై, ఆయా శాఖల వారీగా ఎన్నికల సన్నద్ధతను సమీక్షించనున్నట్టు తెలుస్తోంది.

**గతంలో 3 దశలు... ఇప్పుడు 2 దశల్లోనా?**

గతంలో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు మూడు దశల్లో జరగగా...ఈసారి రెండు విడతల్లోనే పూర్తిచేసే ఆలోచనతో ఎస్ఈసీ ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్టుగా ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసుకొని, ఎన్నికల సిబ్బంది ఎంపిక, శిక్షణ, ఎన్నికల మెటీరియల్ ప్రింట్ చేసి, మార్గదర్శకాలు, ఇతర పుస్తకాల ముద్రణ, తదితరాల తయారీ, గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు తమ వెబ్‌సైట్‌లోని టీ–పోల్‌లో సిద్ధం చేసి పెట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఎస్ఈసీకి ఉత్తర్వులు అందగానే ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కానుంది. రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల తేదీలు మినహా ఎన్నికల నిర్వహణకు సంబంధించి మిగతా సమస్యలేవీ లేనందున ఎస్ఈసీ సంసిద్ధంగా ఉన్నట్టుగా ఆ వర్గాలు వెల్లడించాయి.


# వాయుగుండంగా అల్పపీడనం..

మొదటిపేజీ తరువాయి

అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇవాళ పశ్చిమ, మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఇది రేపు ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెప్పింది.

**20 జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్**

రాష్ట్రంలోని 20 జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్స్ జారీ అయ్యాయి. హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, భద్రాద్రి, కామారెడ్డి, కరీంనగర్, భూపాలపల్లి, మేడ్చల్, ములుగు, మెదక్, మహబూబ్ నగర్, వరంగల్, సూర్యాపేట, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఆదిలాబాద్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో వర్షాలు జోరుగా పడుతున్నాయి.



**అతి భారీ వర్షా లు కురిసే జిల్లాలు**

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి

**భారీ వర్షా లు కురిసే జిల్లాలు**

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నారాయణపేట, గద్వాల

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మనకే అవకాశాలెక్కువ

మొదటిపేజీ తరువాయి

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు.

జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల



విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.

# మీ ఫోనుకు దొంగ చెవులు..

## మనపై ఇక 24 గంటలపాటు నిఘా పెట్టనున్న సర్కారు

**నిన్నటికినిన్న సైబర్ నేరాల నియంత్రణ నెపంతో సోషల్‌మీడియా వారియర్లపై రౌడీషీట్లు తెరవడానికి సిద్ధమైన రేవంత్ ప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా పౌరుల వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పనిచేసే శక్తిమంతమైన టూల్స్ కొనుగోలు చేయనున్నది.**

**వీటిద్వారా ఆండ్రాయిడ్.. యాపిల్.. ఫోన్ ఏదైనా సరే.. వాటికి చెవులు, కండ్లు రాబోతున్నాయి. మనం మాట్లాడే మాటలు, చేసే మెసేజ్‌లే కాదు.. సోషల్ మీడియాలో పెట్టే ప్రతి పోస్టుపైనా సర్కారు నిఘా పెట్టనున్నది. ఎప్పుడు, ఎక్కడి నుంచి, ఎవరి గురించి, ఎవరికి మద్దతుగా పోస్ట్ చేస్తున్నారో క్షణాల్లో సమాచారాన్ని క్రోడీకరించి నివేదికలను రూపొందించి చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ అధునాతన సాఫ్ట్‌వేర్లు ప్రతి ఒక్కరి వ్యక్తిగత హక్కులను హరిస్తాయని నిపుణుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.**



- పెట్టే ప్రతి పోస్ట్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి నివేదిక రూపకల్పన
- సోషల్‌మీడియా చాటింగ్‌లపైనా నిఘా వేయనున్న టూల్స్
- పూర్తయిన ఫోన్‌కాల్స్‌నూ రికార్డ్ చేసి వినిపించే సామర్థ్యం
- ఆండ్రాయిడ్, యాపిల్ తదితర ఫోన్లన్నీ సులువుగా అన్‌లాక్
- ఎప్పుడో డిలీట్ చేసిన సమాచారమైనా సులభంగా రిట్రీవ్
- ప్రతి ఒక్కరి వ్యక్తిగత గోప్యతకు ముప్పేనంటున్న నిపుణులు

హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):

అంతేకాదు.. మీరు మాట్లాడుతున్న, గతంలో మాట్లాడిన కాల్స్‌ను కూడా రికార్డ్ చేసే ప్రమాదం పొంచి ఉన్నది. ఎప్పుడో డిలీట్ చేసిన ఫొటోలు, వీడియోలు, పోస్ట్‌లను క్షణాల్లో రిట్రైవ్ చేయవచ్చు. మీరు సోషల్ మీడియాలో పెట్టే ప్రతి పోస్ట్‌పై నిఘా ఉండనుంది. ఎప్పుడు, ఎక్కడి నుంచి, ఎవరి గురించి, ఎవరికి మద్ధతుగా పోస్ట్ చేస్తున్నారో క్షణాల్లో సమాచారాన్ని క్రోడీకరించి నివేదికలు సిద్ధం అవుతాయి. ఇదంతా ఎవరో ప్రైవేట్ వ్యక్తులో, ప్రైవేర్ సంస్థలో చేస్తాయనుకుంటే పొరబాటే. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనున్న శక్తివంతమైన టూల్స్ చేయగలిగే పనులు ఇవి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో పనిచేసే ఈ అధునాతన సాఫ్ట్‌వేర్లు ప్రతి ఒక్కరిపై నిఘా నేత్రంగా పనిచేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి ప్రభుత్వం చేతికి వచ్చిన తర్వాత.. 'ప్రతిపక్ష నేతల ప్రతి కదలిక రికార్డ్ అవుతుంది. వారి మద్దతుదారులు, అభిమానులు, అనుకూల వ్యక్తులు నిఘా పరిధిలోకి వస్తారు. అనుమానం ఉన్న స్వపక్షం నేతలపై కూడా అనుక్షణం నిఘా కన్ను ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత గోప్యతకు ముప్పుగా పరిణమించే ప్రమాదం పొంచి ఉన్నది' అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంటే.. తెలంగాణలో ఇకపై ఏ ఫోన్ కూడా సురక్షితం కాబోదన్నమాట.

**పేరుకు భద్రత.. 24 గంటల నిఘా**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కోసం 'ది తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్' (టీజీటీఎస్) ఇటీవల టెండర్లను ఆహ్వానించింది. దీని ప్రకారం తెలంగాణ పోలీసులు టాక్ వాకర్, సెలీబ్రైట్ ఇన్‌సైట్స్ వంటి హైఎండ్ టెక్ టూల్స్‌ను కొనుగోలు చేయనున్నారు. సైబర్ నేరాలకు ముకుతాడు వేయడం, శాంతిభద్రతలను పరిరక్షించడం కోసం వీటిని కొనుగోలు చేస్తున్నామని పైకి చెప్తున్నారు. అయితే.. ఏఐ సాంకేతికతతో పనిచేసే ఈ అత్యాధునిక టెక్ టూల్స్‌తో వ్యక్తిగత గోప్యతకు ప్రమాదం పొంచి ఉన్నదని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్షాలపై, ఆయా పార్టీల మద్దతుదారులపై, లక్షిత పౌరులపై వీటిని ప్రయోగిస్తారన్న అనుమానాలు కలుగుతున్నాయి. టీజీటీఎస్ కొనుగోలు చేయనున్న అడ్వాన్స్‌డ్ ఏఐ టెక్ టూల్స్‌లో ఉన్న అధునాతన ఫీచర్లతో మనం ఏం చేస్తున్నామోనన్న విషయాన్ని చాలా సులభంగా తెలుసుకోవచ్చని, ఎవరితో ఫోన్‌లో ఏం మాట్లాడాం? ఏం ఛాటింగ్ చేశామన్న విషయాన్ని కూడా పసిగట్టవచ్చని టెక్ నిపుణులు చెప్తున్నారు. ఇది ఒకరకంగా 'మనపై పెట్టిన 24 గంటల నిఘా' అని అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న టెక్ టూల్స్ ఏమిటి? ఏ టూల్‌తో ఏం జరుగుతుంది? మనకు ఎలాంటి ప్రమాదం పొంచి ఉన్నది? అనే చర్చ మొదలైంది.

# జూబ్లీహిల్స్.. అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్!

మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. జూబ్లీహిల్స్ నియిజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకే సునీతకు అవకాశం ఇస్తున్నట్లు గులాబీ బాస్ తెలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో బైఎలక్షన్‌జరుగుతున్న విషయం తెలిసిందే.

గత జూన్ 8న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ గుండెపోటుతో కన్నుమూశారు. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తప్పనిసరి అయ్యింది. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న గోపినాథ్ స్థానంలో ఆయన సతీమణి సునీతకే బీఆర్ఎస్ అధినేత అవకాశం ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించారు. 2023 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు.

'జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ను పార్టీ అధినేత కేసీఆర్ గారు ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గారి మరణంతో, త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్




ఉపఎన్నికలో.. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న దివంగత మాగంటి గోపీనాథ్ గారి సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యతనిస్తూ వారిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు, గౌరవాన్నిస్తూ జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ గారు ఈ నిర్ణయం తీసుకున్నారు' అని బీఆర్ఎస్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొంది. సునీత గెలుపు కోసం ప్రతి ఒక్కరికి కృషి చేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

మొదటిపేజీ తరువాయి

తీసుకొని, సమాన అభివృద్ధి, సమగ్ర వృద్ధి, సమాన అవకాశాలను అందించే విధంగా రిజర్వేషన్ విధానం రూపొందించబడింది.

ఈ జీవో డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్, ఆర్టికల్స్ 40, 243D, 243T ప్రకారం తీసుకోబడింది. అలాగే, "ది తెలంగాణా బీసీ రిజర్వేషన్స్ బిల్, 2025" కూడా ఈ విధానానికి మద్దతుగా ఆమోదం పొందింది. జూలై 11న ప్రభుత్వం విడుదల చేసిన అదనపు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్, ఆగస్టు 28న సమర్పించబడిన కమిషన్ నివేదిక ఆధారంగా, బీసీలకు స్థానిక సంస్థల్లో సమాజిక న్యాయం , రాజకీయ సాధికారతను కల్పించే విధంగా రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయి. తెలంగాణ ఈ నిర్ణయంతో పల్లె-పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రంగా మారింది.




# పనితీరుకు తగిన ప్రోత్సాహం

- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మొత్తం 2.47 లక్షల మంది కార్మికులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకం
- మోదీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ కోసం ఎన్నో చర్యలు తీసుకుందన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):



సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్‌ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శాశ్వత ఉద్యోగులు కానివారికి కూడా బీమా రక్షణ కల్పించామని చెప్పారు.


తమ నిర్ణయాలు ఉద్యోగుల సమగ్ర సంక్షేమం వైపు ఒక ముందడుగు అని కిషన్ రెడ్డి అభివర్ణించారు. ఎక్స్‌గ్రేషియాను కూడా రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలలో సీఎండీ నుంచి కార్మికుడి వరకు అందరికీ డ్రెస్ కోడ్ తీసుకువచ్చామని తెలిపారు. పండుగ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పనితీరు ప్రోత్సాహకం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, మార్గనిర్దేశనం తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కోల్ ఇండియా పరివార్ భారతదేశం యొక్క బలాన్ని నిరూపించిందని ఆయన కొనియాడారు. కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' అనే మంత్రం బొగ్గు రంగాన్ని సరికొత్త సంకల్పంతో ముందుకు తీసుకువెళ్లడానికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బీహార్ మహిళలకు మహిళా రోజ్‌గార్ యోజన..

- బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ
- బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం
- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

బీహార్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):



బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు.

ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.

గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది" అని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు.

మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- తెలంగాణ డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమించిన ప్రభుత్వం
- ప్రస్తుతం తెలంగాణ ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్న శివధర్‌రెడ్డి
- అక్టోబర్ 1న తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న శివధర్‌రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):

తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు శుక్రవారం(సెప్టెంబర్ 26 వ తేదీ) ఉత్తర్వులు జారీ చేసింది. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా



పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. డీజీపీ స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్. తనను డీజీపీగా నియమించినందుకు సీఎం రేవంత్‌ను కలిశారు శివధర్‌రెడ్డి. దీనిలో భాగంగా సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు శివధర్‌రెడ్డి.



## దుర్గామాతకు మైనంపల్లి పూజలు

**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు ఐదో రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, చిన్న శంకరంపేట మండలం కోరివిపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన సొంత గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,పూజా కార్యక్రమాలకు హాజరైన మైనంపల్లికి ఆలయ పూజారి శివప్రసాద్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఆలయ పూజారి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పాటు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులును శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, నాయకులు యాదవరావు, రాజిరెడ్డి, పుల్లారావు, మోహన్ నాయక్, అశోక్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **మొత్తం 49 మద్యం దుకాణాలు**
- **అక్టోబర్ 23న డ్రా ద్వారా ఎంపిక**
- **జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**మెదక్ సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**
మెదక్ జిల్లా కేంద్రం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202527 మద్యం పాలసీకి కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాల నిమిత్తం మెదక్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. మెదక్ జిల్లాలోని మొత్తం 49 మద్యం దుకాణాల్లో మెదక్ స్టేషన్ పరిధిలో (17), రామాయంపేట స్టేషన్ పరిధిలో (15), నర్సాపూర్ స్టేషన్ పరిధిలో (17) మద్యం దుకాణముల కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం అయిందన్నారు. ఇందులో మొత్తం 49 మద్యం దుకాణాలలో 01 ఎస్టీ, 06 ఎస్సీ, 09 గౌడ కులస్తులకు కలెక్టర్ సమక్షంలో డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈ దరఖాస్తులకు అక్టోబర్ 23 న వెంకటేశ్వర గార్డెన్ లో డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 05:00 వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయదలచిన వారు మూడు (3) లక్షల నాన్ రిఫాండబుల్ డిడి "THE DISTRICT PROHIBITION AND EXCISE OFFICER, MEDAK" పేరు మీద సమర్పించాలని అన్నారు. దరఖాస్తుదారుడు 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, పాస్ కార్డు సమర్పించవలసి ఉందన్నారు. దరఖాస్తుదారుడు రిజర్వేషన్ కు సంబంధించిన షాపుకు అప్లికేషన్ సమర్పించి, తనకు సంబంధించిన తెలంగాణ ప్రభుత్వంచే జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం, స్వీయ దృవీకరణ పత్రము నిబంధనల ప్రకారము సమర్పించుకున్నారు. పూర్తి వివరాలకు మెదక్ జిల్లా అధికారి 8712658903, మెదక్ సీఐ ని 8712658922, రామాయంపేట సీఐ ని 8712658923, నర్సాపూర్ సీఐ ని 8712658924 సంప్రదించాలన్నారు.

## 'గొప్ప ధీర వనిత ఐలమ్మ'



**మాసాయిపేట, (ప్రజాస్వరం) :**
మాసాయిపేట మండల వ్యాప్తంగా తెలంగాణ వీరనారి, సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిదాయకం

- **ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు**

**మెదక్ సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**
మెదక్ పట్టణంలోని వెల్కంబోర్డు వద్ద శుక్రవారం రజక సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రజక సంఘాల నాయకులు, అధికారులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మహనీయుల జయంతులను ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తుందన్నారు. నిజాంకు, జమీందారులకు, జాగిర్దారులకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ తెగువ ను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారి పక్షాన నిలబడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. భావితరాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## శేరిలింగంపల్లిలో పర్యటించిన సీపీ అవినాష్ మహంతి పర్యటన



**హైదరాబాద్, (ప్రజాస్వరం ) :**
శేరిలింగంపల్లి చందా నగర్ మియాపూర్ ప్రాంతాలలో భారీ వర్షాలు ఎక్కువగా కురుస్తున్న ఏరియాలను సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి పరిశీలించారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ పరిధిలోని గంగారాం వాటర్లాగింగ్ పాయింట్, మై హోమ్ మంగళ రైల్వే అండర్ బ్రిడ్జి , అనేక ఇతర కీలక ప్రదేశాలను సందర్శించారు. సైబరాబాద్ అంతటా కురుస్తున్న వర్షాలు మరియు భారీ నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ సిబ్బంది అవసరమైన చోట వెంటనే ట్రాఫిక్ మళ్లింపులను అమలు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితిలలో జీహెచ్ఎంసీ , హైడ్రా తో కలిసి పనిచేయాలి. నీటి తొలగింపు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం, రద్దీని తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఆడపడుచులకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు

- **మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**

**మేడ్చల్, (ప్రజాస్వరం ) :**
తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను మేడ్చల్ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆకాంక్షించారు.అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు అందరూ కలిసి ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అని,దేశంలోనే పూలను పూజించి,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ తెలంగాణ సామూహిక జీవన విధానానికి,కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని



తెలిపారు.ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ పాటు ఆట పాటలతో ఆనందోత్సాహాలతో వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.





## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**శామీర్‌పేట, (ప్రజాస్వరం) :**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, సీనియర్ నాయకులు రవీందర్, సుధాకర్, ప్రధాన కార్యదర్శిలు శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దొండ మహేష్, పరమేష్ గౌడ్, కోశాధికారి మరుమావుల కళ్యాణి, బూత్ అధ్యక్షులు పూజారి మహేష్, యంజాల బాబు, రవి, బాబు సీనియర్ నాయకులు నాగరాజు వీరేష్ నాయక్ సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంతో పాటు ఆసుపత్రి ఆవరణలో గల సమస్యలపై వారితో చర్చించి కమిషనర్ కు వివరించడం జరిగింది. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం జరిగింది.



## భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండండి

- **ఏ ఇబ్బంది ఉన్న 100 కు డయల్ చేయండి**
- **వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల జిల్లా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఏదైనా అత్యవసరం ఉంటే 100 నెంబర్ కు డయల్ చేయాలని సూచించారు. వాగులు కాలువలు నదులు చెరువుల వద్దకు వెళ్ళరాదు అని అన్నారు. గ్రామాల గ్రామ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి అని అన్నారు. నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్ళరాదు అని తెలిపారు. నాలాలు, వాగులు ప్రవహిస్తున్న రహదారులు రోడ్లు దాటరాదు అని తెలిపారు. చెట్ల కింద శిధిలావస్థలలో ఉన్న భవనాల కింద ఉండరాదు అని అన్నారు. ఎట్టి పరిస్థితులలో కరెంట్ స్తంభాలు ముట్టుకో రాదు అని తెలిపారు. వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలి అవసరమైతేనే ప్రయాణాలు చేయాలి అని అన్నారు. అత్యవసర సమయంలోనే బయటకి రావాలి అని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఏ ఆపద వచ్చిన ఎలాంటి సమయంలోనైనా సంబంధిత పోలీస్ స్టేషన్కు గాని వంద నెంబర్ కు డయల్ చేయాలని కోరారు. రోడ్లపై పారుకున్న నీరును తక్కువ అంచనా వేసి దాటే ప్రయత్నం చేయకూడదు అని అన్నారు.

## వర్షాలతో ప్రజలు జాగ్రత్త!

- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం) :**



వికారాబాద్ జిల్లాలో రాబోయే రెండు, మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనుండడం వల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలోని రెవెన్యూ వ్యవసాయ శాఖ, పోలీస్, ఇరిగేషన్ల అధికారులను అప్రమత్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చెరువులు, కుంటలు నిండి గండ్లు పడితే నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి యుద్ధ ప్రాతిపదికన మరవకు చేయించాలని సూచించారు. నియోజకవర్గంలోని వాగులు ఉత్రృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాల్లో పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది గట్టిగా బందోబస్తును ఏర్పాటు చేసి ప్రాణాపాయం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

- **మంత్రి శ్రీధర్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి / హైదరాబాద్ (ప్రజాస్వరం ) :**




పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రములు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం అర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు.మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు.ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.400 నుండి 599 ఎస్ ఎఫ్ టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఒక ఇళ్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోటామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచించారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణం తో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు.


**నిజమైన లబ్ధిదారులను ఎంపిక**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు.ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లాలో శుక్రవారం తెల్లవారజాము నుండి సాయంత్రం వరకు భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం తెల్లారుజాము నుంచి సాయంత్రం వరకు కనీసం 10 సెంటీమీటర్ల సగటు వర్షపాతం జిల్లాలో నమోదయింది. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, కోడంగల్ ,పరిగి పట్టణాల్లో పలు కాలనీలు భారీ వర్షాల వల్ల నీటితో నిండుకుని ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి. పలు కాలనీలు వల్ల దిగ్బంధంలో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని వికారాబాద్ నియోజకవర్గం కోట్పల్లి ప్రాజెక్టు, తాండూరు నియోజకవర్గం, జుంటుపల్లి, శ్రీరాములవారి, శివసాగర్, పరిగి నియోజకవర్గం లక్నాపూర్, వికారాబాద్ పట్టణం శివసాగర్, మర్పల్లి కొంషెట్ పల్లి, మోమిన్పేట నందివాగు ప్రాజెక్ట్ లలో వరద నీరు భారీగా వచ్చి చేరింది. ఆయా ప్రాజెక్టులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా జిల్లాలో భారీ గా ఖరీఫ్ పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలో నాలుగు లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో దాదాపు సగానికి పైగా పంటలు భారీ వర్షాలు వరదల వల్ల నష్టమైనట్లు తెలుస్తోంది. జిల్లాలో వాగుల పరీవాహక ప్రాంతాల్లో మరింత అధికంగా పంట నష్టం చోటు చేసుకుంది. ముంపు ప్రాంతాల్లో సాగులో ఉన్న పత్తి కంది వంటి పంటలకు భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. పంట పొలాల్లో భారీ ఎత్తున వరద నీరు చేరి పైర్లు నీట మునిగాయి. శుక్రవారం సాయంత్రం కూడా భారీ వర్షం ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం వరకు భారీ వర్షం తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.












# ఉచిత కంటి వైద్య శిబిరం

**శామీర్‌పేట, సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం) :**
తూముకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట, బొమ్మరాసిపేట గ్రామంలో శుక్రవారం ఐజిఎఫ్ స్వచ్ఛంద సంస్థ, దాట్ల ఫౌండేషన్ బయోలాజికల్ ఈ కంపెనీ వారి సహకారంతో ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ మౌలాలి వారిచే ఉచిత కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 130 మంది పాల్గొన్నారు. ఇందులో 46 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగింది. మిగతా లబ్ధిదారులకు కంటి అద్దాలు, రెటీనా సమస్యలు ఇతర కంటి వైద్యం అవసరమని గుర్తించడం జరిగింది. ఉచితంగా కంటి ఆపరేషన్ లను చేయడం జరుగుతుంది. కంటి అద్దాల అవసరమైన వారికి అందించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రజలకు తెలియజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎమ్మెస్ రెడ్డి లయన్ హాస్పిటల్ స్టాఫ్ నరేందర్, సుదర్శన్ పాల్గొన్నారు. దాట్ల ఫౌండేషన్ నుంచి కృష్ణ చైతన్య, ఇలా సాగర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఐజిఎఫ్ స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుటికుప్పల రవి, ఎలబోయిన సాంబరాజు, మచ్చ మధు, మామిడి శెట్టి మహేష్, డాక్టర్ ఒర్రె భవాని ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం కొనసాగింది. ఈ కార్యక్రమంలో శామీర్ పేట, బొమ్మరాసిపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట పటిమకు నిదర్శనం ఐలమ్మ



- **మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**
- **లక్ష్మీ నరసింహ కాలనీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు**

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**
తెలంగాణ పోరాట పటిమకు నిదర్శనం చాకలి ఐలమ్మ అని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీనరసింహ కాలనీలో చాకలి ఐలమ్మ 130వ జయంతి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని ఆమె విగ్రహానికి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... నిజాం, దేశ్ముఖ్ల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ యువతులకు ఆదర్శమని ఆమె ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూలు శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్, బిజెపి పార్టీ అధ్యక్షులు కమల చారి, బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ, బూడిద వెంకటేష్ ,బండ కింది ప్రసాద్ గౌడ్, రమేష్ చారి, మహేందర్ యాదవ్, శ్రీ లక్ష్మీనరసింహ స్వామికాలనీ అధ్యక్షులు కెకే చారి,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,భాష పాక మహేందర్,తెలంగాణ రజక సమితి అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు రాములు, కార్యదర్శి సకినాల రవి, రత్నాల కనకయ్య పెద్దాపురం కుమారస్వామి, కుమార్,యాకన్న, రాజిరెడ్డి,లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ జలనీల రజక సంఘం అధ్యక్షులు గుమ్మడి రాజు, వెంకన్న,ఉపాధ్యక్షులు సింగారపు కొమురయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ లొంక రాజు, ప్రధాన కార్యదర్శి శంకరయ్య కోశాధికారి సింగారపు బుచ్చి రాములు, ప్రచార కార్యదర్శి చట్టు సుమన్ సలహాదారులు మధు, ప్రభాకర్, నరేష్,సతీష్,ప్రవీణ్,వెంకన్న, సైదులు,రాములు,కుమార్, అంజయ్య,సాయి, సంతోష్,అశోక్, స్వామి,శ్రీను, ఉపేంద్ర చారి, రాజు, బ్రహ్మచారి, వీరయ్య పాల్గొన్నారు.



## తెలంగాణ ఆడబిడ్డల చైతన్యానికి

# ప్రతీక చాకలి ఐలమ్మ

- **వికారాబాద్ జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజాస్వరం):**
వికారాబాద్ జిల్లా వికారాబాద్, తాండూరు, కోడంగల్, పరిగి, నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు వేడుకల్లో పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గారి చిత్రపటంకి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఐలమ్మ చేసిన పోరాట వివరాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మణిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్,వెంకటయ్య, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.




**తెలంగాణ వీరవనిత చాకలిఐలమ్మ!**
వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం,కెవిపిఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ *వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాక విముక్తి కోసం జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తాను పండించిన వరి పంటను భూస్వాములు తీసుకెళ్తుంటే అడ్డుకొని వీరోచితంగా పోరాడిన మహిళ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. వీరతెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు భూములు పంచాలని వారి భూములలో ఎర్రజెండాను పాతి పది లక్షల ఎకరాల భూములు పంచిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన ప్రముఖ పాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ,వీర తెలంగాణ సాయుద పోరాటంలో 4000 మంది చనిపోవడం జరిగింది అని తెలంగాణ రాష్ట్రంలో భూములు పంచిన చరిత్ర కేవలం ఎర్రజెండాకు మాత్రమే దక్కిందని,అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టాలని మహిళలనుగౌరవించి, మహిళలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఇవ్వలని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు కోసం ప్రభుత్వాలపై ఉద్యమించవలసి అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల రాజు,,రవికుమార్,సి. శేఖర్,పకిరప్ప,ఇస్మాయిల్, దోర్నాల వెంకటేష్,శాంతు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఆడబిడ్డల చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ : మెతుకు ఆనంద్**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి వికారాబాద్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కమాల్ రెడ్డి, వికారాబాద్ పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, యకులు మల్లేశం, మంచన్ పల్లి సురేష్, ఎన్నెపల్లి గోపి, దశరథ్ రెడ్డి పాల్గొన్నారు.










# ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడుదాం

- **మాజీ సర్పంచ్ జాము రవి**

**శామీర్‌పేట, సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం) :**
భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని మూడు చింతల పల్లి మాజీ సర్పంచ్ జాము రవి అన్నారు. శుక్రవారం మండల రజక సంఘం ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల కేంద్రంలోని కామిడి వీరారెడ్డి విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జాము రవి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చాకలి ఐలమ్మ ఉద్యమించారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావి తరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాం రవి. మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ వార్డ్ సభ్యులు వేణుగోపాల్ రావు. రాజేంద్రప్రసాద్ గౌడ్, యాదగిరి (చిన్న), శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మాజీకోఆప్షన్ నర్సిములు, ర్యాకల శ్రీకాంత్ గౌడ్, నాయకులు చెక్కల నర్సిములు, ఇర్మయ్య, శ్రీను, రజక సంఘము అధ్యక్షులు లక్ష్మణ్. ఉపాధ్యక్షుడు బాలరాజ్, చిన్న, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో శ్రీ విద్యాధరి



- **భక్తులకు దివ్యదర్శనం కల్పించిన అమ్మవారు**

**వర్గల్ / గజ్వేల్ (ప్రజాస్వరం ) :**
ప్రసిద్ధ వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి అమ్మవారు ఆదిపరాశక్తి శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. శ్రీ విద్యా సరస్వతి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణ, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోప పచార పూజలు, చండీ హోమం తదితర ప్రత్యేక పూజలతో పాటు సకల ఆభరణాలు, కరెన్సీ నోట్ల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ మహిషాసుర సంహారంతో అమ్మవారు పూజలందుకోగా, శక్తి స్వరూపిణి శ్రీ మహాలక్ష్మి చల్లని చూపులు మనందరి పై ఉంటాయని అన్నారు. అలాగే నవరాత్ర పర్వదినాలలో దర్శిస్తే ఆ కుటుంబం సకల సంపదలతో తులతూగుతుందని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పూజలు**
శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా వర్గల్ క్షేత్రంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అధికారులను అప్రమత్తంగా ఉండాలి



- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం):**

జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి నష్టం జరగకుండా అధికారులను అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్ర వారం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి పరిగి , వికారాబాద్ మున్సిపల్ పరిధి లో పొంగిపొర్లుతున్న వాగులు, వరదలను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాల మూలంగా జిల్లాను రెడ్ అలర్ట్ గా గుర్తించడం జరిగిందని, ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో రెండు రోజులపాటు భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే ఇండ్ల నుండి బయటకు రావాలని ప్రజలకు సూచించారు. పెద్ద పెద్ద భవనాల దగ్గర, చెట్ల దగ్గర పిడుగులు పడే ప్రమాదం ఉంటుందని ప్రజలు అట్టి ప్రాంతాల్లో ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. పశువులను కాపాడుకునే దిశగా గ్రాసం నిమిత్తం బయటకు తీసుకు వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. పెద్ద మొత్తంలో వాగులు, వంతెన వద్ద నీరు ఉప్పొంగితే అధికారులకు సమాచారం ఇస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు పరిగి, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు జాకీర్ అహమ్మద్, పోలీస్ అధికారులు ఉన్నారు.

## సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**దౌల్తాబాద్,సెప్టెంబర్ 26 ( ప్రజాస్వరం ):**

తెలంగాణా రైతాంగ పోరాట వీరనారి, దళిత బహుజన ఉద్యమాలకు పునాది వేసిన సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ నిర్భయ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. పీడిత, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని,ఆత్మగౌరవ పోరాటానికి ఆమె ఒక ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

**దౌల్తాబాద్,సెప్టెంబర్ 26( ప్రజాస్వరం) :**

గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ 2025 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులకు దొమ్మాట రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ కేంద్రాల్లో అనుసరించవలసిన నిబంధనలు, ఓటింగ్ యంత్రాల వినియోగం, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరణాత్మకంగా తెలియజేశారు. ఎన్నికలు న్యాయసమ్మతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ప్రిసైడింగ్ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. శిక్షణా కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీడీవో సయ్యద్ గఫుర్ ఖాద్రి, రాయపోల్ ఎంపీడీవో జమ్లూనాయక్, దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.








# సంప్రదాయాన్ని ప్రతిబింబించే సంబురం





- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం):**

తెలంగాణా సంస్కృతి మరియు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా డి ఆర్ డి ఎ ,మెప్మా,ఉద్యానవన , శిశు సంక్షేమ,శాఖ ల వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలతో బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ , డి డబ్ల్యు ఓ అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమం లో పాల్గొని , మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి తీసుకొచ్చిన బతుకమ్మలతో పాటలు పాడుతూ సందడి చేసి కలెక్టరేట్ కు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ బతుకమ్మల వద్దకు వెళ్లి మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుదీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్ , అడిషనల్ డిఆర్డిఏ నరసింహులు, శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి , డి పి ఆర్ ఓ చెన్నమ్మ,డి పి ఓ జయసుధ, డ్వాక్ర గ్రూప్ మహిళలు , ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26( ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్‌లో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశిష్టమైన అలంకారంలో మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు నామస్మరణ చేస్తూ ఘనంగా పూజించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, కీర్తనలతో ఆలయం అంతటా భక్తి వాతావరణం నెలకొంది. మహిళలు కోలాటాలు ఆడి, పసుపు కుంకుమలు సమర్పించి, సంపదల అధిష్టాత్రి అయిన మహాలక్ష్మిని కరుణాకటాక్షాలు కురిపించాలని ప్రార్థించారు.దంపతులు ఉమ్మడి నర్సింహారెడ్డి ప్రేమలత మరియు గొల్ల టింకు పుష్ప శ్రీ మహాలక్ష్మి కటాక్షం కలిగిన ఇంటిలో ఐశ్వర్యం, ఆనందం, శాంతి నిండిపోతాయి" అని పండితులు అయ్యవారు వెంకటేశం చెప్పారు.





# నూతన అంశాలపై పరిజ్ఞానం అంతర్జాతీయ సదస్సులతోనే!



- **డా. చామకూర గోపాల్ రెడ్డి**

**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం) :**

అంతర్జాతీయ సదస్సులతో పరిజ్ఞానం బదిలీ జరిగి, కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందని సిఎంఆర్ టెక్నికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో "ఇంటలిజెంట్ కంప్యూటింగ్ అండ్ కమ్యూనికేషన్" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు అంతర్జాతీయంగా రాణించాలంటే ఆ స్థాయిలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. అందుకోసం అంతర్జాతీయ స్థాయి సదస్సులు ద్రోహం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో చామకూర అభినవరెడ్డి, కార్యదర్శి వసంతలత, డైరెక్టర్ రాజు రెడ్డి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి 108 రకాల తీపి నైవేద్యం

**మెదక్ సెప్టెంబర్ 25 (ప్రజా స్వరం) :**



శ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా మెదక్ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోనీ శ్రీ దేవి మహంకాళి ఉత్సవ కమిటీ, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో అమ్మవారికి 108 రకాల తీపి నైవేద్యాలు కాలనీ సభ్యులు అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో ఉత్తమ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**



చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సుదీర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె సేవలను కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , అదనపు కల్లెక్టర్ (ఏ సి ఎల్ బి) సుదీర్ , డి ఆర్ ఓ మంగీలాల్ ,బి సి సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి , శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను రైతులు పెంచుకునేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- **ఆవులను ఘోశాలలో ఉంచండం అంటే.. కన్నా తల్లిని బందించడం తో సమానం**
- **రైతు దగ్గర ఉంటేనే ఆవు కు సఖం ..తద్వారా ఆవు నుండి వచ్చే ఫలితాలు ప్రజలకు అందుతాయి**
- **రైతును ఎప్పుడైతే ప్రోత్సహిస్తామో అప్పడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి నాంది**
- **రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్**



**హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం ) :**

గోశాలలో ఉన్న ఆవులు గోసపడుతున్నాయని ఇటీవల ప్రభుత్వాలు విశాలమైన ప్రదేశాలలో గోశాలలను నిర్మాణం చేసి ఆవులను ఉంచాలని ప్రభుత్వాలు ప్రయత్నించడం హర్షనీయమే.. కానీ అంతకన్నా ముఖ్యమైన విషయం ఆవు రైతు దగ్గర ఉంటేనే సుఖ పడుతుందని తద్వారా వాటి నుండి వచ్చే ఫలితాలు ప్రజలకు అందుతాయని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. ఆవులను రైతులు పెంచుకునేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఆవులను ఘోశాలలో ఉంచండం అంటే కన్నా తల్లిని బందించడం తో సమానమన్నారు. ప్రతి ఒక్క రైతు ఆవులను పోషిస్తూ సంరక్షిస్తే సమాజము ఎంతో బాగుపడుతుందని, రైతు దగ్గర ఆవు ఉంటే రైతు బాగుపడతాడు ఆవు సుఖపడుతుంది ఆవు మలమూత్రాల ద్వారా భూమి సారవంతం అవుతుంది ఆ భూముల పండిన పంటలు తిన్న ప్రతివారు ఆరోగ్యవంతులవుతారని ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు మన పూర్వీకులంతా సేంద్రియ వ్యవసాయము పాడిపంటలు పండించుకొని తిని ఎంతో ఆరోగ్యంగా జీవించారు వారి జీవన విధానాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకొస్తే ఇటు పకృతి ప్రజలు బాగుంటారన్నారు. ఈ ప్రపంచంలో ఆవును మించిన రాణి జీవి లేదు అలాంటి పవిత్రమైన ఆవులు ప్రజల మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరం ఇప్పటికైనా ప్రతి ఒక్కరు కనువిప్పు చేసుకొని మళ్లీ పల్లెల్లో పశుసంపద పెంచాలి ప్రభుత్వం కూడా పశువుల పెంపకానిపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరారు.పశువులను పెంచుకునే రైతులకు ప్రోత్సహిస్తూ సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట వేయాలి రైతులకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలి ఈ మధ్యకాలంలో రైతులు ఒక ఆవుతో 30 ఎకరాలు పండించే సదుపాయం అనగా ఆవు మలమూత్రాలతో జీవామృతం తయారుచేసి పంటలకు వేయడంతో మంచి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారు ఇది ఎంతో సంతోషపడవలసిన విషయం కావున ఆహారముతోనే ఆరోగ్యమని అందరూ గ్రహించి ప్రభుత్వాలు పాలకులు ఎప్పుడైతే రైతును ప్రోత్సహిస్తారు అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి నాంది పలుకుతుందని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. పల్లెలలో మళ్లీ పశు సంపద ద్వారా పూర్వవైభవ తీసుకురావాలని, పల్లెలు పచ్చగుంటేనే పకృతి బాగుంటది పల్లెల ఉన్న యువత పట్టణాల వైపు వస్తున్న వాళ్లు తిరిగి మళ్లీ పల్లె నాకు తిరిగి వెళ్లి వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేసి లాభాల వైపు తీసుకొస్తూ అన్నిటిని తీసుకు వచ్చేలా ప్రభుత్వము కూడా యువతను ప్రోత్సహించాలన్నారు. పల్లె బాగుంటది ప్రజలు బాగుంటారు ముఖ్యంగా పశు సంపదను అభివృద్ధి చేయడం మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని రైతు సంక్షేమ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్మ ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు.



# 'స్థానిక' ఎన్నికల్లో ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- **జిల్లా వ్యాప్తంగా 2549 మంది ప్రొసైడింగ్ అధికారుల**
- **190 ఎంపీటీసీ 21 జడ్పీటీసీ స్థానాలు**
- **జిల్లా లో 1052 పోలింగ్ కేంద్రాలు**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**




గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించడంలో భాగంగా ప్రొసైడింగ్ అధికారులకు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. 2549 మంది ప్రొసైడింగ్ అధికారులకు జిల్లా వ్యాప్తంగా ఐదు కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నికలలో నిర్వహించిన అనుభవాల దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని, ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామ పంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు. 190 ఎంపీటీసీ 21 జడ్పీటీసీ స్థానాలకు గాను 1052 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# ఎస్పీ ఆఫీసులో బతుకమ్మ సంబురాలు

- **పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి**
- **పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు**
- **జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**మెదక్, సెప్టెంబర్ 26 (ప్రజా స్వరం) :**





మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ బతుకమ్మ వేడుకలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వు లనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని ఆయన తెలిపారు. పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, వారితో కలిసి పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని అన్నారు. తదనంతరం మహిళా పోలీస్ సిబ్బంది రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, సీఐ రేణుక రెడ్డి, మెదక్ రూరల్ సీఐ జర్జ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26( ప్రజాస్వరం)**




బతుకమ్మ, దసరా పండగ సెలవులతో అనేక కుటుంబాలు సొంత ఊరికి, బందువుల గ్రామాలకు వెళ్తుంటారు ఇలాంటి తరుణంలో ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే పాఠశాలలకు పండగ సెలవులు మొదలయ్యాయి. ఈ నెల 28 నుంచి కళాశాలలకు కూడా సెలవులు వస్తుండడంతో ఆయా కుటుంబాలు బంధువుల ఇంటికి ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారు సొంత గ్రామాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మళ్లీ అక్టోబరు 3 తర్వాతనే ఆయా కుటుంబాలు తిరిగి రానున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాళం వేసి ఉండే ఇండ్లే లక్ష్యంగా చోరీలు జరిగే అవకాశం ఉందన్నారు. దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

**పోలీసుల సూచనలివి..**

ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తద్వారా ప్రాంతంలో గస్తీ పెంచుతాం. బంగారు నగలు, నగదును ఇంట్లో పెట్టి వెళ్లొద్దు. వాటిని బ్యాంకు లాకర్ లో కానీ నమ్మకం ఉన్నవారి వద్ద ఉంచండి. వీలైతే వెంట తీసుకెళ్లండి. ఇంటి ప్రధాన ద్వారం తాళం కనిపించకుండా డోర్ కటన్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్, సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. అల్మారా, బీరువా తాళాలను పాదరక్షల స్టాండ్, పరుపులు, దిండ్లకింద కాకుండా రహస్య ప్రదేశంలో ఉంచండి. ఊరెళ్లి తిరిగొచ్చే వరకు రోజు ఇరుగు, పొరుగు వారిని అడిగి ఇంటి వివరాలు తెలుసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటించడం దొంగతనాలు నేరాలు జరగకుండా రక్షించుకోవచ్చని తెలిపారు.



# చాకలి ఐలమ్మ సేవలు మరవలానివి

- **తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు వడ్లకొండ బిక్షపతి.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26( ప్రజాస్వరం)**


తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదటి మహిళ ఉద్యమకారులు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు చైతన్యవంతం కావాలని తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు వడ్లకొండ బిక్షపతి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశముఖ్, భూస్వాములకు ఎదురు నిలబడి భూమికోసం, భుక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఆంధ్ర మహాసభలో సభ్యులుగా ఉండి దొరలు చేసే అఘాయిత్యాలు, ఆగడాలను, దోపిడిని ఎదిరించి తాను కౌలుకు తీసుకున్న భూమిని పంటను కాపాడుకున్న వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమెను ఎదిరించే ధైర్యం లేక దొరలు నక్సలైట్ పేరుతో అక్రమ కేసులు బనాయించి వారి కుటుంబాన్ని చిత్రహింసలు చేశారని అయినప్పటికీ కూడా మడమ తిప్పకుండా దొరల గుండాలతో పోరాడి తరిమికొట్టిన ధైర్యశాలి అన్నారు. ఆమె చేసిన పోరాట స్ఫూర్తితోటి అక్రమంగా కబ్జా చేసిన పేదల భూములు దొరల వద్ద నుండి 10 లక్షల ఎకరాల వరకు దళిత బహుజనులకు భూ పంపిణీ చేశారు. చాకలి ఐలమ్మ ఆధునిక సమాజానికి నాందిగా నిలిచారని పేర్కొన్నారు. అలాంటిది ధీరవనిత రజక కులంలో పుట్టిన ఐలమ్మ నేటి సమాజానికి ఎంతో ఆదర్శవంతం అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని దళిత బహుజన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి గౌరీగారి పరశురాములు,నాయకులు చింతకింది మంజూరు, పీర్లపల్లి రవి, మహేందర్, చెప్యాల స్వామి, చింత కింది మహేష్,మైసిగారి భూదవ్వ, బాలమణి, మల్లవ్వ, రామవ్వ , మల్లేష్, స్వామి, ప్రవీణ్, యాదయ్య, గణేష్,మల్లయ్య, లచ్చయ్య, లక్ష్మి,మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందుచేత

**మార్కూక్ / గజ్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం ) :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మేకల డేవిడ్, ఉప్పరి యాదగిరి, ఉప్పరి కరుణాకర్, ఉప్పరి ఉపేంద్ర, నారని ఎల్లం, కృష్ణ, తదితరులు ఉన్నారు







# ముబారస్ పూర్ లో ఘనంగా కుంకుమార్చన

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26( ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి శరణ్య నవరాత్రి ఉత్సవాలు భక్తిపూర్వకంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకరణలతో దేవిని అలరించి, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి మంగళహారతులు సమర్పించారు. గ్రామంలోని భక్తులు కుటుంబ సమేతంగా హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మైలామూర్తులు భక్తి గీతాలతో మారుమోగి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామ పెద్దలు, యువకులు, కమిటీ నిర్వాకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు






# ప్రభుత్వ భూముని కాపాడాలంటూ ఆర్డీవోకు వినతి

**మేడ్చల్,సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం ) :**

మేడ్చల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న సర్వే నెంబర్ 145లో గల 2 ఎకరాల 29 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి ఆ స్థలాన్ని అమాయకులకు అమ్మి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్ కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం అండ జేశారు. 200 నుంచి 300 చ. గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి ఆ ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారని వివరించారు. గతంలో పని చేసిన మేడ్చల్ తహసీల్దార్ అట్టి భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్థలం పేరుతో రెండు బోర్డులు ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఒక బోర్డు మాత్రమే మిగిలిందని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్థలం పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం స్వీకరించిన ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డి స్పందిస్తూ మేడ్చల్ తహసీల్దార్ భూపాల్ కి ఫోన్ చేసి సర్వేనెంబర్ 145లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారు ఎంతటి వారైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ పేర్కొన్నట్లు, తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా కబ్జా చేస్తే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించినట్లుగా తెలియజేశారు. ఆర్డీవోను కలిసిన వారిలో సీపీఐ(ఎం)మండల నాయకులు కొమురయ్య, పూజ, రమేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు



# క్షీరసాగర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

**ములుగు / గజ్వేల్ ,సెప్టెంబర్ 26 (ప్రజాస్వరం ) :**

తెలంగాణ వీర వనిత , వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కొన్యల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా వారి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి బహుజన ధీరత్వానికి చిట్యాల ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాటా స్ఫూర్తి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమన్నారు, ప్రజా వ్యతిరేక పాలనపై దిక్కరాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనతత్వం ఎల్లవేళల ఎందరో నాయకులకు ఉద్యమకారులకు ఆదర్శమని తెలిపారు. మన తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అన్నారు, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999